1053

3/no.1066
28974
1053
1937

East Godevari Dist. 6th Adi Mandhra Maha Jana Sabha Amalapuram

తూర్పుగోదావరిజిల్లా 6 వ ఆదిమాంధ్ర మహాజనసభ, అమలాపురం.

P.No.109
Sl.No.69

22-8-1937

OFFICE OF THE ...
28 AUG 1937

అధ్యక్షకోపన్యాసము

అధ్యక్షులు

Ellore

మ: రా: శ్రీ నకా చినవెంకయ్యగారు

వంగాయగూడెం, పడమటివీధి.

ఏలూరు.

పశ్చిమగోదావరి జిల్లా.

తూర్పుగోదావరిజిల్లా 6 వ ఆదిమాంధ్ర మహాజనసభ, అమలాపురం.

OFFICE OF THE REGISTRAR
23 AUG 1937
MADRAS

న కా॥ చిన వెంకయ్యగారి అధ్యక్షోపన్యాసము.

సోదరులారా! స్వజాతి సోదరులారా!

ప్రస్తుతము మన ఆంధ్రదేశములో విద్యావంతులు, ధనవంతులు, సంఘసేవకులు ఉండగా కుర్రవాడనైన నేను అన్నివిషయములలో అనుభవము తక్కువైన, నన్ను తూర్పుగోదావరిజిల్లావారు నాపైమోపిన ఈభారమును మోయలేనిదయినప్పటికిన్ని, స్వజాతీయులు నాయందు గౌరవముంచి నాకీ అధ్యక్షస్థానమిచ్చిన నాజాతీయులకు కృతజ్ఞతను తెలిజేయుచున్నాను.

పూర్వము మనస్థితి.

మనము భారతదేశములో పుట్టినప్పటికిని, మన స్వదేశీయులు మనలను భారతీయులుగా పరిగణింపక మనజాతి నీచముగా చూచుచు, సర్వకష్టములకు లోనుచేసి ఊరికి వెలుపల రెండుమైళ్ళదూరమునయుంచి మాల మాదిగ పాకి పేర్లతో పిలుచుచు, వారికి బానిసలుగా చేసుకొని పసుప్రాయులను చేసి జాతిని అన్నివిధాల అణగద్రొక్కిన బ్రాహ్మణ బ్రాహ్మణేతరచర్యలను మనము నేటివరకు నిరసించుచునేయున్నాము.

హరిజనులలో ఉత్తమపురుషులు.

పూర్వము మనజాతిలో వాలీ సుగ్రీవులు శ్రీరామమూర్తికి అండగానిలిచి రావణబ్రహ్మచే లంకలో బంధింపబడ్డ మహాపతివ్రత సీతమ్మవారిని తెచ్చుటకు శ్రీరామమూర్తి వాలిని చంపి సుగ్రీవునకు పట్టముగట్టి వానరబలగముచే వారధిబంధించి సీతమ్మవారిని శ్రీరామమూర్తికి ఒప్పగించిన జాతియొక్క స్థితి నేడు చూచిన ప్రతిహరిజనునియొక్క హృదయము దహించుకపోవును. ఈజాతిలో పరాశరుడు. వేదవ్యాసుడు, సుకుడు, నందుడు, చోకామేళుడు పుట్టినజాతి నేడు అరే, ఒరే అని పిలుపులతో పిలిపింపబడుచున్నందులకు చాలా విచారించుచున్నాడను.

మహాపతివ్రతలు తుదకు అవతారమూర్తిఅయిన శ్రీరామచంద్రుని క్షుద్బాధతీర్చిన శబరియొక్క సంతతినేడు పాకీపని చేయుచున్నదంటే సవర్ణులంతా విచారించవలెను. ఈపాకీపనిచేయుటము శబరులదికాదు తప్ప పాకీపని చేయిం

చుకొనేవారిదే తప్పని ఒప్పుకొనకతప్పదు. వసిష్ఠునియిల్లాలు ఏజాతిలోపుట్టినది మరచితిరా! సారంగి, సురతమంజరి, రేణుక, మతంగస్త్రీలు ఏజాతిలోపుట్టిరో బ్రాహ్మణ బ్రాహ్మణేతరులు ఒకసారి పురాణగాథలను విప్పి చూడుడు.

ప్రస్తుతము హరిజనుల స్థితి.

అంటుదోషమను మహాపిశాచము హిందూసంఘము నుండి పారదోలుటకు తిరుణ్యాళ్వార్లు హరిజనులకు వైష్ణవమతమునిచ్చి హిందూమతమునుద్ధరించవలెనని, దేశములో ఎంతో అందోళనము చేసిరి కాని వారిసేవ కొంతవరకు ఫలించినదని చెప్పకతప్పదు. వీరువలెనే శ్రీరామకృష్ణపరమహంస స్వామి రామతీర్థ, స్వామి వివేకానంద, స్వామి శ్రద్ధానంద మొదలగు మహాపురుషులు ఎందరో హిందూమతమునుండి అంటును పారదోలవలెనని నిరంతరము సేవచేసి హిందూమత సంఘోన్నతికై వారియొక్క ప్రాణములను సమర్పించిరి.

నేడు భారతస్వాతంత్ర్యయోధుడును, లోకోత్తరపురుషుడును గాంధీమహాత్ములవారు హరిజనులకొరకై చేయుచున్న సేవ వర్ణనాతీతము. అంటును హిందూసంఘమునుండి తొలగించుటకు హిందూదేశములో మున్నెన్నడు జరుగని మార్పు ప్రస్తుతకాలములో మహాత్ములవారి ఉపవాశమువల్ల దేశములో గొప్పమార్పు గలిగినందులకు శ్రీమహాత్ములవారికి కృతజ్ఞతను తెలియచేయుచున్నాను.

ఎస్సెంబ్లీ స్థానములు.

సవర్ణులకు హరిజనులకు జరిగినపూనా ఒడంబడిక వలన హరిజనులకు మద్రాసు ప్రసిడెన్సీకి 30 స్థానములు

లభించినవి ఈ స్థానములు ప్రభుత్వమువారు హరిజనులకు ప్రసాదించారని పేరు ఊరు లేని పార్టీలలో చేరిన కొంతమంది హరిజనులు అనుకొనుచు యీ అసత్య ప్రచారమే స్వజాతీయులలో చేయుచున్నందులకు విచారించుచు, ఇకమీదట యిట్టి ప్రచారము చేయరాదని సభ్యులకు హరిజనులకు మనవి చేయుచున్నాను. 1932 సంవత్సరమునకు పూర్వము మదరాసు శాసనసభకు ఎన్నిస్థానము లుండెడివో ఒకసారి వినుడు మద్రాసు రాష్ట్రమునకు, ఎనిమిది స్థానములిచ్చిరి ఈ 8 స్థానములకు స్వజాతీయుల యొక్క ఉద్దేశము తీసుకొనకుండగనే ప్రభుత్వమువారు నామనేషను చేసేవారు హరిజనులమని పేరుపెట్టుకొని కొన్ని నామినేషనులు బ్రాహ్మణులు తీసుకొనేవారు. ఇది ప్రభుత్వమువారు 1932 వ సం॥ నకు పూర్వము హరిజనులకు చేసిన మహాసేవ. మొన్న జరిగిన ఎలక్షనలో అప్రహాసునకు గవర్నరుగారు మద్రాసు ప్రసిడెన్సీకి 10 నామనేషనులు చేయవచ్చును ఇందు హరిజనులకు ఒకస్థానముకూడ యివ్వక పోవడములో హరిజనులయందు ప్రభుత్వవారికి ఎంత ప్రేమ యున్నదో స్వజాతీయులే గ్రహింపగలరు.

హరిజన. యం యల్. ఎ లు.

హరిజనులకు ఒసగబడిన 30 స్థానములలో 26 స్థానములు కాంగ్రెస్ పార్టీ తరుపున జయముపొందినారు. మనమందులకు కాంగ్రెస్ మహాసంస్థకు కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతను చూపవలసియున్నది. పై 26 స్థానములు తమస్వశక్తి వలన జయము పొందితిమని, చాలామంది తలంపవచ్చును,

మేము బి. ఎ. లు చదివినందువలనను సంఘసేవకుల మగుటచే గెలిచితిమనియు విర్రవీగుట అవివేకము. ఒక్కటిమాత్రము వారు మరవరాదు, కాంగ్రెస్ పార్టీ తరఫున నిలబడుట వలననే అట్టి జయము పొందితిమని హరిజన యం. యల్. ఎ. లు, గర్వపడవలసి యున్నది. స్వలాభము కొరకు దేశము, స్వజాతిని, లెక్కచేయక కొంతమంది హరిజనులు యితర పార్టీలలో చేరి. పేరు వూరు లేకుండ. వూడ్చుకు పోయిరి. ఒకహరిజనుల ననేల జమిందారులు, ధనవంతులు, కాంగ్రెస్ పార్టీకి ఎదురుగా నిలబడిన బొబ్బిలి రాజావంటి జమిందారులందరును కూడ, కాంగ్రెస్ కృంగటి వ్రేళ్లతో కూలద్రోసినది. పిఠాపురం మహారాజావంటి పీపుల్సుపార్టీని పేరు వూరు లేకుండా పరుగెత్తించినది కాంగ్రెస్ పార్టీ కాదా?

మహారాజాధి రాజులకే కాంగ్రెస్ సంస్థ ముందు ఆహుతిలైపోతే కోడిగుడ్డులో పిల్లచందములాటి హరిజనులు కాంగ్రెస్‌తో పోటీచేయడము ఎంత అవివేకమో మెంబర్లుగానిలబడి అపజయము పొందినవారికే తెలియును నేను వేరుగా చెప్పనేల?

మరచి పోనేమల్లి రాదు

శాసనసభ్యులు కాంగ్రెసు సంస్థనుగాని స్వజాతిని గాని, ఉత్సాహవంతులగు యువకులను స్వజాతిని మరచి స్వార్థత్వముతో వ్యవహరించిన వారిని, అంతటితో సరియని తెలుసుకొనవలయును జమీందారులు సహితము కాంగ్రెసునకు వ్యతిరేకులయి నంతమాత్రమున ననేగదా! మూటముల్లు చంకను బెట్టుకొని ఎస్సెంబ్లీ భవనమునకు ఒక నమస్కారము

పెట్టి అమ్మా! కాంగ్రెసు పార్టి వారు మాకీస్థానములు వద్దంటె మేమువస్తాము వారు వెళ్లి పొమ్మంటే వెళ్లిపోతాము మాకు దేశములో పేరుపూరు లేదు, పరువు మర్యాదలు లేవు, మేము గవర్నమెంటువారి పాదములను బట్టిబ్రతుకుచున్నాము తల్లీ, యివిగో మాఆఖరు నమస్కారములు స్వీకరించ వలెనని మాకోరిక.

పురిటిలో సంధి.

నూతన రాజ్యాంగము, మసిపూసి మారేడు కాయలాగ మనభారత దేశమునకు ప్రభుత్వమువారు ప్రసాదించారు. పురిటిలోనే సంధి యన్నట్లు మంత్రిపదవులు కాంగ్రెస్ వారు తీసుకొనుటకు అంతరాయము కల్పించినారు. రైతు ఋణవిముక్తికై కార్మికుల కష్టముల తొలగించుటకై అంటుదోషమును శాసనరూపకముగాతీసివేయుటకై కాంగ్రెసు మంత్రులు ఏదైన చట్టము తయారుచేసి అసెంబ్లీ కౌన్సిలులో ప్యాసుచేసితే గవర్నరుగారి యర్రసిరా గీటుతో ఎత్తుకపోవును. అట్టిప్రత్యేక అధికారమును గవర్నరు ఉపయోగించనని వాగ్దానము చేసిన కాంగ్రెసువారు మంత్రిపదవులు స్వీకరింతుమని, గవర్నమెంటువారికి తెలియజేసిరి. ఈవిధముగా కాంగ్రెసువారికి గవర్నమెంట వారికి వాదోపవాదములు దాదాపు 3మాసములు జరిగిన తరువాత ప్రభుత్వమునకు కాంగ్రెసువారికి రాజీకుదిరి తుదకు కాంగ్రెసువారుమంత్రిపదవులుస్వీకరించిరి, కాంగ్రెసువారియొక్క ఉద్దేశము చాలపవిత్రమైన ఉద్దేశముని తోడి హరిజనజాతి అంతయు గ్రహించునుగాక యని కోరెదను. అంటుదోషము శాసనరూపకముగా తీసివేయ వలెనన్న

7 కోట్లమంది హరిజనులను నుద్ధరింప వలెనన్న ఒక్క కాంగ్రెసుద్వారానే ఈపనిజరుగ వలెనుగాని తుదకు సర్వాధికారము చేతులో పెట్టుకున్న బ్రిటీషు ప్రభుత్వము యింతవరకు చేయలేక పోయినదనియు మనవిచేయు చున్నాను.

ప్రస్తుత రాజకీయము

నూతన రాజ్యాంగము బలవంతముగా భారతీయులకు యిష్టము లేనప్పటికన్ని ఏప్రియల్ 1 వ తేదీనుండి అమలులో పెట్టినారు. బర్మాను యిండియానుండి విడదీసినారు. అందువలన మీతూర్పు గోదావరిజిల్లా ఆదిమాంధ్రులకు తీరనినష్టము సంభవించినది మీజిల్లాలోని అధికసంఖ్యాకులు బర్మాదేశముపై ఆధారపడి జీవించుచున్నారు. పోష్టేజి ఒక్కసారిగా హెచ్చించినారు దీనివలన పేదలైన మనజాతికి తీరనినష్టము సంభవించినది. ఒకఅణావిలువగల కవరు ఒక్కసారి 2½అణాలుఅయినవి దేశము ఆర్థికముగా పలు బాధలు పడుచున్నది అట్టితరి, గవర్నమెంటువారు నూతనముగా నియమించిన తాత్కాలిక మంత్రులకు వేతనములు నెల 1కి 26 వందల రూపాయిలు జీతమును 4 వందలు రూపాయిలు యింటిఅద్దె వగయిరాలు, నెల 1కి 3 వేల రూపాయిలు జీతము యిచ్చుచున్నారు. భారత దేశములో 35 కోట్లమంది భారతీయులు రోజు 1కి మనిషికి 0-1-4 పైసలు సంపాదించు బీద దేశములో 3 వేల రూపాయలు జీతము తీసుకొనడము ధర్మచట్టమునకు విరుద్ధమనియు, అధర్మ పరిపాలననియు, భారతీయు లందరు గగ్గోలపెట్టిరి, కాని ప్రభుత్వమువారు లెక్కచేయరైరి. పూజ్యమైన కాంగ్రెసు పార్టి మంత్రి పదవులు స్వీకరించగనే దేశ

ము చాలాబీద తనములో ఉన్నదిగనుక 500-0-0 రూపాయిలు కంటె ఎక్కువజీతము తీసుకొనరాదని కాంగ్రెసుపార్టి తీర్మానించినది. సం॥రం 1కి ఒకమంత్రి జీతములో నెల 1కి 25 వందలు రూపాయిలు చొ॥న సం॥రమునకు 30 వేలు రూపాయలు ప్రజలను బాగుచేయు నిమిత్తము కాంగ్రెసు మంత్రులు వదలుకొనిరి యిందుకు హరిజనులు కూడ కాంగ్రెసు పార్టికి కృతజ్ఞులై యుండవలెను.

లోకల్ బోర్డులు

రాజధానిలో యించుమించు అన్నిబోర్డులలో కాంగ్రెసువారే అధ్యక్షతస్థానమును నలంకరించియున్నారు అట్టితరి హరిజనులకు సర్వవిధముల సహాయము చేయుటవారి కనీసధర్మమైయున్నది ఆర్థికముగా వెనుకబడిన మన సంఘమునకు ఎన్నియో సదుపాయములు వారుచేయవలసి యున్నది. హరిజనులలో అనేకులు ఉపాధ్యాయులు నిరుద్యోగులై యున్నారు అట్టితరి సర్వవిధముల ఉపాధ్యాయులకు సహాయము చేయవలసియున్నది. హరిజన విద్యార్థులు నిస్సహాయకులై, వారి వారి విద్యాభివృద్ధి కోల్పోవుచున్నారు. వారికిప్రతి జిల్లాయందు ఉచిత భోజన బాలబాలికల వసతిగృహములకు లోకల్ బోర్డులు గ్రాంటులు యివ్వగోరెదను. వసతిగృహములలో విద్యతోపాటు చేతివృత్తులు కూడా నేర్పించిన సంపూర్తిగా నిరుద్యోగ సమస్య తొలగిపోవును యిదివరకు నిరంకుశ పార్టీలకు చెందిన అధ్యక్షులు పార్టీ ద్వేషములో విద్యార్థులకు ఉపాధ్యాయులకు మిడ్ వైఫ్‌లకు కాంపౌండర్లకు మున్నగు ఉద్యోగులకు జరిగినకష్ట నష్టములను డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటుగార్లు

స్వయముగా తెలుసుకొని సహాయముచేయుట ప్రస్తుతఅధ్యక్షుల కర్తవ్యమని మనవిచేయుచున్నాను. కొంతమంది లోకల్ బోర్డు ప్రెసిడెంటులు పురవలక సంఘాధ్యక్షులు పైవిధముగాచేయక కాంగ్రెసు పార్టీకిచెందిన ఉద్యోగస్థుల కంట్రాక్టర్లమొర నాలకించక, దర్శనము కూడనివ్వక పోవడమే కాక ఉద్యోగములోనున్న కొంతమందిని తీసివేయు చున్నారని వినుచున్నందులకు విచారపడు చున్నాను. యిట్టిఅక్రమము గానడుచు మున్సిపల్ చేర్మెన్‌గారి పయినను లోకబోర్డుల ప్రెసిడెంటులపైనను రాష్ట్రకాంగ్రెసు సంఘమువారు జిల్లా కాంగ్రెసు సంఘమువారు తాలూకా కాంగ్రెసు సంఘమువారు టౌవున్ కాంగ్రెసు సంఘమువారును సరియైన చర్యతీసుకొనవలెనని కోరుచున్నాను.

లేబరు డిపార్టుమెంటు.

లేబరు డిపార్టుమెంటువారు అక్కడక్కడ స్కూళ్లు పెట్టినంత మాత్రమున హరిజనులు బాగుపడ నేరరు. లేబరు డిపార్టుమెంటువారు కనీసము జిల్లాకు హరిజన బాలురవసతి గృహము ఒకటి, హరిజన బాలికావసతి గృహము ఒకటి, జిల్లాకుముఖ్య స్థానములలో స్థాపించి విద్యతోపాటు మెకానికల్ కూడ (చేతిపనులు) నేర్పించిన హరిజనులు అన్నివిధముల బాగుపడగలరని లేబరు డిపార్టుమెంటువారికి మనవిచేయుచున్నాను.

నిర్బంధన విద్య.

యింగ్లాడు అమెరికా దేశములలో 100 కి 99 గురు. విద్యగలవారని పేపర్లు ద్వారా గ్రంథముల ద్వారా తెలుసు

ము చాలాబీద తనములో ఉన్నదిగనుక 500-0-0 రూపాయిలు కంటె ఎక్కువజీతము తీసుకొనరాదని కాంగ్రెసుపార్టి తీర్మానించినది. సం॥రం 1కి ఒకమంత్రి జీతములో నెల 1కి 25 వందలు రూపాయిలు చొ॥న సం॥రమునకు 30 వేలు రూపాయిలు ప్రజలను బాగుచేయు నిమిత్తము కాంగ్రెసు మంత్రులు వదలుకొనిరి యిందుకు హరిజనులు కూడ కాంగ్రెసు పార్టీకి కృతజ్ఞులై యుండవలెను.

లోకల్ బోర్డులు

రాజధానిలో యించుమించు అన్నిబోర్డులలో కాంగ్రెసువారే అధ్యక్షతస్థానమును సలంకరించియున్నారు అట్టితరి హరిజనులకు సర్వవిధముల సహాయము చేయుటవారి కనీసధర్మమైయున్నది ఆర్థికముగా వెనుకబడిన మన సంఘమునకు ఎన్నియో సదుపాయములు వారుచేయవలసి యున్నది. హరిజనులలో అనేకులు ఉపాధ్యాయులు నిరుద్యోగులై యున్నారు అట్టితరి సర్వవిధముల ఉపాధ్యాయులకు సహాయము చేయవలసియున్నది. హరిజన విద్యార్థులు నిస్సహాయకులై, వారి వారి విద్యాభివృద్ధి గోల్పోవుచున్నారు. వారికిప్రతి జిల్లాయందుఉచిత భోజన బాలబాలికల వసతిగృహములకు లోకల్ బోర్డులు గ్రాంటులు యివ్వగోరెదను. వసతిగృహములలో విద్యతోపాటు చేతివృత్తులు కూడా నేర్పించిన సంపూర్తిగా నిరుద్యోగ సమస్య తొలగిపోవును యిదివరకు నిరంకుశ పార్టీలకు చెందిన అధ్యక్షులు పార్టీ ద్వేషములో విద్యార్థులకు ఉపాధ్యాయులకు మిడ్ వైఫ్‌లకు కాంపౌండర్లకు మున్నగు ఉద్యోగులకు జరిగినకష్ట నష్టములను డిస్ట్రిక్టుబోర్డు ప్రెసిడెంటుగార్లు

స్వయముగా తెలుసుకొని సహాయముచేయుట ప్రస్తుతఅధ్యక్షుల కర్తవ్యమని మనవిచేయుచున్నాను. కొంతమంది లోకల్ బోర్డు ప్రెసిడెంటులు పురపాలక సంఘాధ్యక్షులు పైశధముగాచేయక కాంగ్రెసు పార్టీకిచెందిన ఉద్యోగస్థుల కంట్రాక్టర్లమొర నాలకించక. దర్శనము కూడనివ్వక పోవడమే కాక ఉద్యోగములోనున్న కొంతమందిని తీసివేయు చున్నారని వినుచున్నందులకు విచారపడు చున్నాను. యిట్టిఅక్రమము గానడుచు మునిసిపల్ చేర్మెన్ గారి పయినను లోకబోర్డుల ప్రెసిడెంటులపైనను రాష్ట్రకాంగ్రెసు సంఘమువారు జిల్లా కాంగ్రెసు సంఘమువారు తాలూకా కాంగ్రెసు సంఘమువారు టౌన్ కాంగ్రెసు సంఘమువారును సరియైన చర్యతీసుకొనవలెనని కోరుచున్నాను.

లేబరు డిపార్టుమెంటు.

లేబరు డిపార్టుమెంటువారు అక్కడక్కడ స్కూళ్లు పెట్టినంత మాత్రమున హరిజనులు బాగుపడనేరరు. లేబరు డిపార్టుమెంటువారు కనీసము జిల్లాకు హరిజన బాలురవసతి గృహము ఒకటి, హరిజన బాలికావసతి గృహము ఒకటి, జిల్లాకుముఖ్య స్థానములలోస్థాపించి విద్యతోపాటు మెకానికల్ కూడ (చేతిపనులు) నేర్పించిన హరిజనులు అన్నివిధముల బాగుపడగలరని లేబరు డిపార్టుమెంటువారికి మనవిచేయు చున్నాను.

నిర్బంధన విద్య.

యింగ్లాడు అమెరికా దేశములలో 100 కి 99 గురు. విద్యగలవారని పేపర్ల ద్వారా గ్రంధముల ద్వారా తెలుసు

కొనుచున్నాము భారత దేశములో 100 కి 10 మంది కూడ చదువుకున్నవారు లేకపోవడము చాలావిచారమైనసంగతి, కాబట్టి జాతీయ గవర్నమెంటువారికి తెలియజేయున దేమనగా సవర్ణులకు, హరిజనులకు, విద్య అవసరం కాబట్టి బాల బాలికలను స్కూళ్ళకుపంపని తల్లిదండ్రులపై తగుచర్యతీసుకొనవలెనని ప్రస్తుత అమలులో ఉన్న కాంగ్రెసు గవర్నమెంటువారిని కోరుచున్నాను.

అస్పృశ్యత.

భారత దేశములో 7 కోట్లమంది అంటు దోషంవల్ల కృశించి పోవుచున్నారన్న సంగతి స్వదేశీయులకు తెలిసిన విషయమే ఈ అంటు దోషమువల్ల అనేకమంది అన్యమత స్వీకారము చేయుచున్నారు ప్రస్తుత అమలులో ఉన్న కాంగ్రెసు గవర్నమెంటువారు శాసన రూపకముగా అంటు తీసివేయుటకు తీర్మానించి సదరు తీర్మానము జబరుదస్థీగా అమలులో పెట్టవలెనని జాతీయ ప్రభుత్వమువారిని కోరుచున్నాను.

అన్యమత స్వీకారము.

డాక్టరు. అంబేద్కరుగారు అన్యమత స్వీకారము హరిజనులకు అత్యావసరమని ఆందోళన సల్పినారు దీనికికారణము కవితా గ్రామములో హరిజనులకు జరిగిన అపకారము సవర్ణులు, హరిజనులయందు చూపిన క్రూరత్వము, చెప్పనలవికాదు. అంబేద్కరుగారు కూడ స్వజాతీయు డగుటచే స్వజాతీయులకు జరుగుచున్న యిక్కట్లును భరించలేక దేవుడుపేరు చెప్పుకొని పొట్టపోసుకొను జగద్గురు శంకరాచార్యులు మొ

దలగు సనాతన నాయకులకు చాలా ఆగ్రహము కలిగినది. హరిజనులకు గలిగిన ప్రాబల్యతను సవర్ణులకుజరిగిన హరిజనులను నాశనము చేయడానికి, సవర్ణులంతా పూనికొనే వారే 6000 వేల మైళ్ల దూరమునుండి వచ్చినఇంగ్లీషు దొరలను తిరపతి దేవస్థానములలోనికి బూట్సు కాళ్లతో తీసుకొనివెళ్లి స్వాగత పత్రములిచ్చి, టీపార్టీలు డిన్నరుపార్టీలిచ్చి వారితో సమపంక్తిలో భోజనములు చేయవచ్చును వీరు పశు మాంసము, కోడి మాంసము, పంది మాంసాదులను, మద్యపానము, బ్రాంది, మొదలగు మత్తుపదార్థములు భుజించుట లేదా? టర్కీ దేశమునుండి వచ్చిన మహమ్మదీయులను మీయిండ్లలో నుంచుకొని మీకాఫీ హోటల్ లోనికి రానిస్తూ మీసత్రములలోనికి రానిస్తూ సర్వాధికారము యివ్వడము లేదా? వీరు పశువులు, కోళ్లు, మేకలు. మున్నగు జంతువులను ప్రతిదినము కోయుచు అదేఒకవ్రతకమువలె పెట్టుకొని కొంతిమంది మహమ్మదీయులు జీవించుచు మత్తుపదార్థములచే తాండవమాడుచున్న మహమ్మదీయులకు సర్వాధికారము యివ్వవచ్చును. ఈ దేశములో పుట్టి ఈ దేశములో పెరిగి మీబొట్టు, మాబొట్టు. మీజుట్టు, మాజుట్టు, మీదేవుడు, మాదేవుడు, మీరక్తము, మారక్తము, అని సమానముగా భావించుకొనే మాకు హిందూ మతములో సమానత్వము లేకపోవుటవలన నాజాతి ఎంతవిచారించుచున్నదో ఆజాతిలో పుట్టిన అంబేద్కరుగారికి తెలుసునుగాని మాటలు తేటలులో మాయలలో ముంచే సవర్ణులకేమి తెలియును సనాతనులకేమి తెలియును.

శుద్ధి సంఘము.

నేడు హిందూమత రక్షణకర్తలు మతోద్ధారకులు హరిజనులే యని గర్వముతో మనవి చేయుచున్నాను ఒకప్పుడు బొంబాయిలో హిందూ మహమ్మదీయులకు సాంఘిక పోరాటము వచ్చినప్పుడు సవర్ణులు హరిజనుల శరణు జొచ్చినప్పుడు మహమ్మదీయులతో పోరాడి హిందువులగు సవర్ణుల నురక్షింపలేదా? మరచితిరా?

హిందూ మతము నశించి పోవుచున్నదని హరిజనులంతా అన్యమత స్వీకారము చేయుచున్నారని శుద్ధి సంఘములు పెట్టి ఎన్ని వేలమంది క్రైస్తవులను హిందూ మతములో కలిపిరో ఒక్కసారి ఏలూరు, గుడివాడ, గుంటూరు, పట్టణములు వచ్చి చూడుడు. ఈపని ఎవరు చేసినది? ఊరికి వెలుపల నున్న హరిజనులని మరవకుడు ఇట్టిజాతిని అణచిపెట్టి యుంచుట అతిక్రూరమైన పాపము చేయుచున్నామని అగ్రజాతీయులందరు గ్రహింతురుగాక.

మద్యపానము

మద్యపానమువల్ల దేశములో కోట్లకొలది ప్రజలు, తినుటకుతిండి, ఉండుటకుయిల్లు, కట్టుటకుబట్టలేక. అన్నమో రామ చంద్రాయని కలవరించు చున్నారు. మద్యపానమును పూర్తిగా దేశములో మందుకైనను లేకుండ శాసన రూపకముగా తీసివేయ వలెనని జాతీయ గవర్నమెంటువారిని ప్రార్ధించుచూ ప్రస్తుతము ఒంపకెన్ను కమిటీ పెట్టి తద్వారా ప్రచారకుల నియమించి మద్యపానమును పూర్తిగా నిర్మూలనము చేయించ వలెనని ప్రభుత్వమువారిని కోరుచున్నాను.

హరిజనుల పెండ్లిండ్లు.

హరిజనులు సంబంధము కుదుర్చుకొనిన నాటినుండియు పెండ్లి అయ్యేవరకు మద్యపానము మదు మాంసములతో తాండవ మాడెదరు ఇదిచాలా హేయమైనపని ఇందువల్లనే 50. 60. రూపాయిలతో అయ్యే పెండ్లి 2. 3. వందల రూపాయిలు ఖర్చుచేసి అప్పులపాలయి ఉండుటకు యిల్లు లేక, కట్టుటకు గుడ్డలేక, తినుటకు తిండిలేక, దరిద్రమును అనుభవించు చున్నారు శుభమంటు పెండ్లిచేస్తూ పచ్చనిపందిటలో హిందూమత సిద్ధాంత ప్రకారము వరహోవు తారమైన పందిని తినుటచాలా క్రూరము, హరిజనులకు నేచేయుమనవి ఏమనగా వివాహములలో మద్యపానము జీవహింస చేసిన అట్టి పెడ్లిండ్లను సంఘీయులు కులకట్ల ప్రకారము భోజనములకు వెళ్లక బహిష్కరించవలెను ఇందుకు యువకులు సరియైన చర్యతీసుకొన గోరెదను.

ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతీయ మహాసభ,

1919 వ సం॥నుండి ఆంధ్రదేశములో 9 సభలు జరిగినవి. నెల్లూరు మొదలుకొని విశాఖపట్టణమువరకుమాత్రమే ఆంధ్రరాష్ట్రనిమ్నజాతీయ మహాసభ జరుగుచున్నదని తెలియును. జనసంఖ్యలోను ఎక్కువైయుండి అష్టకష్టములకు లోనగుచు, పడరానిపాట్లు పడుచున్న దత్తమండలములో నివసించుచున్న స్వజాతీయుల గతి ఏమిటి? వారికికూడా ఈసభా ఉద్దేశములు తెలియజేయవలయునంటె జరుపబోయే 10 వ ఆంధ్రరాష్ట్ర నిమ్నజాతీయ మహాసభ దత్తమండలములలో

జరుపవలెనని సభ జరుపునిమిత్తము ఒక కమిటీ వేసి సదరు కమిటీ మెంబర్లు దత్తమండలములలో ప్రచారము చేసి, సభ దత్తమండలములలో జరుపవలెనని ఆంధ్రరాష్ట్ర ఆదిమాంధ్ర ఫెడరేషను వారికి మనవి చేయుచున్నాను

హరిజనయువక సంఘములు.

నవన్నలు కాంగ్రెసుసంస్థను అంటిపెట్టుకొని కార్మిక సంఘములు, కర్షక సంఘములు, పోషలిస్టుసంఘములు, యువజనసంఘములు పెట్టుకొని ఏజాతికాజాతి బాగుపడే ఈరోజులలో హరిజనయువకులు నిద్రపోవుచున్నారంటే కడువిచారము హరిజనయువకులు కూడ యువకసంఘములు పెట్టుకొని సదరు సంఘములద్వారా జాతిలో ఉన్న దురలవాట్లను తొలగించి పెద్దవాళ్లకు నైటుస్కూళ్ళు పెట్టి విద్య చెప్పి, బాలబాలికలను నిర్బంధముగా స్కూళ్ళకు పంపించుటకును, స్కూలు లేనిగ్రామములో స్కూళ్ళు పెట్టించుటకును, అగ్రజాతీయులవల్ల స్వజాతీయులకు కలుగుచున్న యిక్కట్లను, యువజనసంఘముల ద్వారా ప్రభుత్వమువారికి తెలియజేసి జాతిని సరియైనస్థితిలో నడిపించుటకు యువకసంఘములు అత్యావసరము గాన గ్రామ తాలూకా జిల్లా రాష్ట్రసంఘములను స్థాపించవలెనని స్వజాతీయయువకులను యువకుడనైన నేను కోరుచున్నాను.

కాంగ్రెస్.

భారతదేశముయొక్క బానిసత్వము తొలగించుటకు కాంగ్రెస్ 1885 సం॥రంనుండి నేటివరకు పడరాని బాధలకులోనై గొప్పత్యాగము చేసినది. యిట్టిసంస్థ ప్రస్తుతము ప్రపంచకములో ఎచ్చటను లేదని గొప్పగొప్ప రాచకీయ వేత్తల

తోను, సాంఘిక వేత్తలతోను, ఆర్థిక వేత్తలతోను కొనియాడబడుచున్నది. యిట్టి మహాపవిత్రమైన సంస్థలో హరిజనులకు కూడా సంపూర్ణాధికారము ఉండవలెనంటె మైనార్టిబాటిన ప్రతి హరిజన స్త్రీపురుషుడును తత్క్షణమే కాంగ్రెస్‌లో మెంబర్లగా చేరకోరెదను యిప్పుడుకాకపోయినా యింకా కొద్ది సంవత్సరములకైనా, కాంగ్రెస్ మహాసంస్థద్వారానే భారతదేశము పరిపాలింపబడగలదు. అప్పుడుహరిజనులంతా మేము మెంబర్లగా చేరకపోతిమే అని చింతింతురు. కొంతమందిమనలో విద్యావంతులు గడచిగట్టెక్కితిమిగదాయని కాంగ్రెసును తిరస్కారభావముతో చూచుచున్నారు. అట్టివారి మాటలు లెక్కచేయకుడు మిమ్ములనందరిని మోసపుచ్చి అధికారము చెలాయించవలయునని హరిజనవిద్యావంతులు చూచుచున్నారు. అట్టి చెలాయింపులకు లోనుకాక అమాయకులైన స్వజాతీయులందరు విద్యావంతులకు చోటివ్వక కాంగ్రెసులో మెంబర్లుగాచేరి కాంగ్రెసుద్వారా వచ్చే ప్రతి ఉపకారము జాతి అంతటికి అందునట్లు స్వజాతీయులు చేయ కోరెదను.

దేవాలయ పోషక సంఘములు.

హిందూ దేవాలయ పోషక సంఘములలో హిందూ దేశములో పుట్టిన ప్రతిహిందువుడికి దేవాలయ కమిటీలలో మెంబర్లుగా యుండుటకు జమాఖర్చు లడుగుటకు గవర్నమెంటు లాప్రకారము ప్రతి హిందువునకు అధికారమున్నది గనుక హరిజనులు కూడా దేవాలయమునకు సంభధించిన యావత్తు ఖర్చులు అడుగుటకును అధికార ముండునట్లు కాన

సహాయకముగా చేయవలెనని జాతీయ ప్రభుత్వము వారికి విన్నవించుకొనుచున్నాను. ఇదితప్పక అమలు చేయుదురని విశ్వసించుచున్నాను.

ఆదిమాంధ్రుల కనీసపు కోర్కెలు.

నిమ్నసంఘముల అభ్యుదయము కొరకు ఏర్పడిన ఈ రాష్ట్ర ఆదిమాంధ్ర సమ్మేళనము ఆసంఘముల అభ్యుదయముకొరకు ఈదిగువ పేర్కొని అన్యోన్యహక్కు స్వాతంత్ర్యములు అత్యంత అవస్యమనియు అవలంబింపకున్న మా సంఘములలో అమిత అసంతృప్తి ప్రబలి దేశములో అన్నివ్యాపారల క్లిష్టపరిస్థితులు కలుగుననియు ప్రభుత్వము వారికిని సోదర దేశీయులకు స్పష్టపరచుచు వానిని శీఘ్రసాఫల్యమునకే ఉభయులును బద్ధకంకణులగుదురుగాక యని ఈసమ్మేళనము వారు విశ్వశించుచున్నారు.

అస్పృశ్యత.

అస్పృశ్యత దురాచారము ఎప్పుడు ఎవ్వరు ఎక్కడ ఏమాత్రము పాటించినను కాక అవలంభించినను అట్టివారిని దండించునట్లు శాశించవలెను.

(క) చెరువులు, నూతులు, సత్రములు, పాఠశాలలు, క్లబ్బులు, పఠనమందిరములు, మొదలగు బహిరంగ సంస్థలకు హిందువులలో సంఘములన్నటికిని ధారాళ ప్రవేశముండవలెను,

(ఖ) స్థలము, ద్రవ్యము, పన్ను ఇచ్చు నీనుమునుంచి మినహాయింపు కాపల మొదలగువిషయములలో యేస్వల్ప

సహాయము ప్రభుత్వము వారివద్దనుంచిగాని, స్థానికసంస్థల వద్దనుంచిగాని, తదితరబహిరంగ సంస్థలవద్దనుంచిగాని పొందినను అట్టి దేవాలయములు, మఠములు, భజనమందిరములు మొదలగు ఆధారస్థలములలో ప్రవేశమునకు హిందువుడైన వానికి యెప్పుడును ఎట్టిఆటంకమును ఉండకుండునట్లును, అట్లు ఏమాత్రమైన ఆటంకము పరచునెడల అట్టివారికి నిదర్శనప్రాయమగు కఠినశిక్ష విధించునట్లును శాశింపవలెను.

(గ) కాఫీ హొటల్, పూటకూళ్ల బసలు, విశ్రాంతి స్థలములు, నాటకములు, సినీమాలు, క్షౌరశాలలు, (మంగలిశాలలు,) మొదలగు స్థలములలో జాతిమత వర్ణఆది వివక్షత లేకుండ. అందరకును ప్రవేశముండవలెను అట్టిప్రవేశమునకు ఏమాత్రము ఆటంకమున్నను అట్టి హొటల్సు వినోద మందిరములు మొదలగువానికి లైసెన్సు యివ్వరాదు.

(ఘ) కాంగ్రెసు కార్యక్రమములలో అస్పృశ్యతా విమోచనము ముఖ్యాంశము అయినను కాంగ్రెసువారు చాలామంది ఆపాపమునకు లోనగుచున్నారు అట్టివారిని కాంగ్రెసు సంస్థలనుంచి అవస్యము తొలగించవలెను మరియు అట్టివారి పేర్లు ఈసమ్మేళనవారు అప్పటికప్పుడు ప్రచురింపుచుందురు అట్లుప్రచురించు ఈసంఘమువారి అభిప్రాయము కాంగ్రెసువారు ఆవశ్యము పాటించవలెను

వేతనము వగైరా.

పలువిధములగు సేవకులలో వ్యవసాయ సేవకుడు అత్యంత హీనస్థితియందున్నాడు కూటికిగుడ్డకు కరవై ఎవరికిని పట్టని గతిలోయున్నాడు వానికి ఈదిగువ తెల్పిన సౌకర్యములు అత్యంతవసరములు.

వ్యవసాయ సేవకునకు యిచ్చు ప్రతిఫలము ఆయన చేయు సేవను అనుగుణ్యముగా ఉండును అట్టిప్రతి ఫలము కష్టించు భూమిమీదవచ్చు నికరవుపంటలో సెరిసఖమునకు తక్కువ ఉండరాదు.

వేస్వల్పపుపని అయినను మానవ నివాసయోగ్యములగు కుటీరములు ఆరోగ్యభంగకరములు కానట్టిస్థలములలో వ్యవసాయ సేవకులకు తేలికపద్ధతులమీద లభించునట్టి ఏర్పాటుచేయవలెను.

పాలేళ్లువగయిరా సాలుసరి వ్యవసాయసేవకులకు సాలు 1 కి అధమము 30 బస్తాల ధాన్యము యివ్వవలయును మరియు ఆసేవకులకు సాలు 1 కి 30 రోజులైనను పూర్తి వేతనముమీద శెలవు యిచ్చునట్టి యేర్పాటు తప్పనిసరిగా ఉండవలెను.

ఉద్యోగములు.

ఉద్యోగములు నిమ్నసంఘములలో యిప్పటికి బయలుదేరగలిగిన అతిస్వల్పసంఖ్యాకులగువారికె ఉద్యోగములు లభించుటలేదు అందుచేత ఈస్వల్పసంఖ్యాకులందరకు ఉద్యోగములు యిచ్చునంతకైనను ఉద్యోగములిచ్చుటకు యిప్పుడు అమలులోయున్న సంఖ్యావరసలనుగూర్చిన నీమములు ఫలించుట అత్యవసరము. అట్లుయిప్పుడున్న విద్యావంతులైన మాసంఘస్తులందరకు ఉద్యోగములు పూర్తిగ లభించినతరువాత మాసంఘస్తుల సంఖ్యను అన్ని ఉద్యోగములలోను 5 వ వంతు మాసంఘములకు ప్రత్యేకపరుపవలెను ఈఏర్పాట్లుఅన్నియు ప్రభుత్వశాఖలకు స్థానకాదిబహిరంగసంస్థలు అన్నిటికి నివర్తింపవలెను.

విద్య — మాసంఘములలోని పేదవిద్యార్థులందరకు చిన్నతరగతినుంచి అంత్య తరగతులవరకు విద్య ఉచితముగా గరుపవలెను. పరీక్షరుసుముకూడ లేకుండచేయవలెను. మరియు సదరు విద్యార్థులకు ఆయావసతిగృహములలో ప్రవేశమొసగి ఉచిత భోజనవసతులు యేర్పరుపవలెను.

పట్టణములలోనుండు ఆది మాంధ్రులకు అందు ముఖ్యముగా శబరుల (పాకీ పనిచేయువారల) కు నివాసయోగ్యములగు స్వల్ప కుటీరములైనను ఆరోగ్యమగు స్థలములలో తేలికపద్ధతులమీద లభింపచేయవలయును.

తాగుడు — కల్లు, సారాయి దుకాణములు పూర్తిగా రూపుమాపవలయును. ప్రస్తుతము వెంటనే మాసంఘస్తుల నివాసములకు రెండుమైళ్లలోపుగా లేకుండునట్లయినను గట్టిఏర్పాటు అత్యవసరము.

గ్రామ పరిశ్రమలు.

బ్రిటీషు ప్రభుత్వము భారతదేశమునకు పరిపాలనకు రాకముందు మనభారతభూమి లక్ష్మిదేవతచే తాండవమాడుచుండెడిదని యిప్పటికి యెన్నియో ఆధారములు గలవు. మన యీ భారతభూమిలో పంచలోహములు, నవధాన్యములు, పంచ సముద్రములు, మరకత మాణిక్యములచే తాండవమాడు భరతఖండంలో నేడు 7 కోట్లమందిఅన్నమో రామచంద్రాయని దుఃఖించు చున్నారు. యింగ్లీషు ప్రభుత్వము మన దేశమునకువచ్చి దాదాపు 250 సం॥లు కావచ్చినది. ఈ 250 సంరంలలో భారత దేశముయొక్క భాగ్యమును వారిదేశమునకు ఎగుమతి చేసుకొని వారు రావణా బ్రహ్మలాటి సౌఖ్యమును అనుభవించు చున్నారు. ఈ ప్రభుత్వము

వల్ల భారతదేశ పరిశ్రమములన్ని మూలలబడ్డవి గ్రామము
లుపడరాని బాధలు అధికముగా అనుభవించు చున్నవి.
కృష్ణ దేవరాయల పరిపాలనలో మాలభద్రకు ప్రసిద్ధికెక్కినది
ఫ్యాక్టరీలు భారతదేశమునకు రాకముందు దంపుడు బియ్యము
వల్లప్రజలు అనారోగ్యమునకు గురిగాక ఆరోగ్య వంతులై
దేహదారుఢ్యము గలవారై సుఖముగా జీవించెడివారు ఫ్యాక్ట
రీలు వచ్చినతరువాత మరబియ్యము తినుటచే సర్వరోగము
లకు గురియై డాక్టర్లకు పైలుఎక్కువ చేయుచున్నారు. మనము
మన హిందూరాజుల పరిపాలనలో జీవించినట్లు ప్రస్తుతము
ఈకాలము జీవించవలెనన్న గ్రామపరిశ్రమలు వృద్ధిచేయవ
లెను ప్రతివస్తువు భారతదేశములో తయారైన వస్తువునే
వాడవలెను. బట్టలు నేయుట, బియ్యము దంచుకొనుట, పంచ
దార తయారుచేసుకొనుట, పిండి తిరుగలిలో విసుకుకొనుట,
కుమ్మరివానికి పనికలుగచేయుట, మంగలివారికి వృత్తి కలుగ
జేయుట, మొదలగు గ్రామపరిశ్రమలు గ్రామస్తులు చేసు
కొనిన గ్రామములలో నివసించుప్రజలు సుఖజీవనము చేయ
గలరు. పట్టణములు గ్రామములమీద ఆధారపడి యున్నవి
గాని పట్టణములమీద గ్రామములు ఆధారపడలేదని గ్రామ
స్తులు తెలుసుకొన గోరెదను హరిజనులు పరిశ్రమలన్నియు
నిత్యము చేయుచుండిన అగ్రజాతీయుల మీద ఆధారపడి
యుండనవసరములేదు కాన హరిజన విద్యార్థులు వారిశెలవు
రోజులలో గ్రామ పరిశ్రమలను పునరుద్ధరించు నిమిత్తము
అమాయకులైన స్వజాతీయులకు ఉపన్యాసముల ద్వారా తెలి
యజేయవలెనని ప్రార్థించుచు యిందుకు జాతీయ గవర్న
మెంటువారుకూడ తోడ్పడ గోరుచున్నాను.

హరిజనసంఘ సేవకులు.

హరిజనుల పురోభివృద్ధికై నిరంతరము కృషిచేయు
చున్న ఈక్రింది పేర్కొనబడిన మహాశయులకు మనము కృత
జ్ఞతను తెలియజేయ వలసియున్నది.

మ. రా. శ్రీ. యోగి. గూడులూరి రామచంద్రరావు
పంతులుగారు. మ. రా. శ్రీ. వేమూరి రాముంజీరావు పం
తులుగారు. మ. రా. శ్రీ. నల్లపాటి హనుమంతరావు పంతు
లుగారు. మ. రా. శ్రీ. దేశోద్ధారక కాశీనాధుని నాగేశ్వర
రావు పంతులుగారు. మ. రా. శ్రీ. మాగంటి బాపినీడు దం
పతులకు. నక్కా భారతీదేవిగారు. స్వసంఘ సేవకులు
మ. రా. శ్రీ. ఆంధ్రదేశ హరిజన భీష్మ రాయుడు,
గంగయ్యగారు. మ. రా. శ్రీ. వేముల కూర్మయ్య దంపతు
లకున్ను. మ రా. శ్రీ. బయ్యా సూర్య నారాయణ మూర్తి
గారు. మ. రా శ్రీ. కుసుమ ధర్మన్న కవిగారికి. మ. రా. శ్రీ
గొట్టుముక్కల వెంకన్నగారు. మ. రా. శ్రీ. కుసుమ వెంక
టరామయ్యగారు. మ. రా. శ్రీ. నీలం వెంకయ్యగారు. మ,
రా. శ్రీ. ఉండ్రు సుబ్బారావుగారు. మ. రా. శ్రీ కమతం
షణ్ముఖంగారు మ రా. శ్రీ. పరవస్తు దాసుగారు. మ. రా.
శ్రీ. జియ్యరు దాసుగారు. మొదలగు స్వసంఘ సేవకులకును
తదితర సవర్ణ హరిజన సంఘసేవకులకును నాఅభివందనములు
అందజేయు చున్నాను.

ముగింపు

సోదర మహాశయులారా యిప్పటికే చాలాకాలాతీతమైన
నది మీరందరు నాయందు గౌరవముంచి శాంతచిత్తులై ఓ
ర్పుతో విన్నందులకు నాకృతజ్ఞతను తెలియజేయుచు నాకెంత

గౌరవమిచ్చిన తూర్పుగోదావరిజిల్లా ఆదిమాంధ్ర ఆహ్వాన సంఘాధ్యక్షులకును సభ కార్యక్రమము యావత్తు భుజస్కంధములపై వేసుకొని చాలాశాంతియుతమైన ఓర్పుతో జరిపిన యువకుడును స్వసంఘ సేవకుడును ఆహ్వానసంఘ ప్రధాన కార్యదర్శిగారును అగు డాక్టర్. శ్రీ సంబూరు శ్రీనివాసరావు గారికిని సహాయ కార్యదర్శులకును ఆహ్వానసంఘ మెంబర్లకును నా కృతజ్ఞతాభివందనములు అందజేయుచు యింతటితో నా ఉపన్యాసము విరమించుచున్నాను.

తూర్పుగోదావరిజిల్లా హరిజనులకు అండగానిలిచి, నిరంతరము సంఘాభివృద్ధికై పాటుబడుచున్న మహారాజశ్రీ కళా వెంకటరావు M. L. A. గారికి నామనస్ఫూర్తి నమస్కారములు సమర్పించుచున్నాను.

శ్రీమారుతి ముద్రానిలయము, అమలాపురం.